విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

ఆదివారం 15 సెప్టెంబరు 2024 8 పేజీలు

పీవీఆర్ చౌదరి అస్తమయం

- ట్రేడ్ యూనియన్ ఈస్ట్ గా సీపీఐ నగర్ కార్యదర్శిగా సేవలు
- విద్యార్థి దశ నుండి ఉద్యమాలబాట
- చౌదరి మృతికి కన్నీటి పర్వంతమైన నల్లూరి అన్న
- చౌదరికి నివాళులర్పించిన సీపీఐ జాతీయ, రాష్ట్ర నాయకులు. పలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల నేతలు
- పొందూరులో ముగిసిన అంత్యక్రియలు



విశాలాంధ్ర-ఒంగోలు:దశాబ్దాల పాటు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల వ్యాప్తికి అలుపెరగని పోరు సాగించి పేద బడుగు బలహీన కార్మిక వర్గాల్లో వెలుగులు నింపటా నికి నిరంతరం పోరాడిన పివిఆర్ చౌదరి ఇక లేడు ఆయన మన వార్త విని ఎంతోమంది ఉద్యమ నేతలు కన్నీటి పర్వతం అయ్యారు. వివరాల్లోకెళ్తే. సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి (56) శనివారం ఉదయం మృతి చెందారు.చౌదరి తన స్వగ్రామం పొందూరు నుండి ఒంగోలుకి బస్సులో వస్తుండగా మాదిగ మధ్యమంలో గుండెపోటు వచ్చి మృతి చెందారు. దీంతో తన స్వగ్రామం పొందూరులో విషాద ఛాయలు అల్లుకున్నాయి.జిల్లాలోని పొందూరు గ్రామంలో చిట్టినేని కోటయ్య, సీతారామలకు జన్మించిన చౌదరి, నరసింహం పంతులు ఇంటికి దత్తు వెళ్లారు. తండ్రి వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న పివిఆర్ చౌదరి చిన్నతనం నుండి సీపీఐ ఉద్యమాల పట్ల ఆకర్షితులయ్యారు.చౌదరి విద్యాభ్యాసం అంత కొత్తపట్నం, ఒంగోలులోనే సాగింది. బిఏ బిఈడి చదివిన పివిఆర్ చౌదరి ఏఐఎస్ఎఫ్ లో ఒంగోలు నగర నాయకులుగా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పనిచేశారు. ఆ తర్వాత కాలంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారు. అయితే చౌదరి ప్రధా నంగా ఏఐటీయూసీలో కీలక పాత్ర పోషించారు. కామ్రేడ్ గంగిశెట్టి కోటయ్య తర్వాత ఒంగోలులో కార్మిక రంగానికి బాగా చేరువైన నాయకుడిగా పివిఆర్ చౌదరికి మంచి పేరు ఉంది. కొత్త యూనియన్ లో ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు. కార్మిక రంగంలో, ఉద్యోగ రంగంలో, బ్యాంకింగ్ రంగంలో, ఆటో రంగంలో, రిక్షారంగంలో, హమాలీ రంగంలో ఏ రంగంలోనైనా ఏ కార్మికుడికైనా, ఏ ఉద్యోగి కైనా ఏ చిన్న సమస్య వచ్చినా పివిఆర్ చౌదరి ప్రత్యక్షమయ్యేవారు. సమస్యను పరిష్కరించేవారు. ఒంగో లు నగరంలో వామపక్ష ఉద్యమాలు ఏమి జరిగినా చౌదరి అన్నీ తానై పనిచేసేవారు. జెండాలు కట్టే దగ్గర నుండి, కార్యకర్తల సమీకరించేదాకా అని తన భుజస్కాంతాలపై వేసుకొని పని చేసేవారు. మిగతా 4 లో ...

పివిఆర్ చౌదరి మృతి దేహానికి నివాళులర్పిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పక్కన ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి రాముడు వెంకయ్య, సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాష్‌రావు,ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ ఎస్ డి సర్దార్

పివిఆర్ చౌదరి మృతి దేహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి గుజ్జుల ఈశ్వరయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి

చౌదరి మృదేహానికి నివాళులర్పిస్తున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు,జాతీయ కార్యదర్శి ఆర్ వెంకయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కరవాది సుబ్బారావు

అన్నదాతలు అధైర్య పడవద్దు...

సాగునీటిని విడుదల చేస్తా

- కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతులకు ఎమ్మెల్యే ఏలూరి భరోసా
- కాలువ గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చి వేస్తున్నాం
- రెండు రోజుల్లో నీరు విడుదల

విశాలాంధ్ర - మార్టూరు : కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతాంగం అధైర్య పడవద్దని పంటలకు సాగునీరు అందించేలా చర్యలు చేపడు తున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొ న్నారు. కొమ్మమూరు కాలువ ఆయకట్టు అన్న దాతలు సాగునీరు రావడంలేదని, పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, అధికారులతో మాట్లాడి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఆయన శనివారం ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి ఈ, ఏఈలతో మాట్లాడారు. రైతులెవరు మిగతా 2 లో ...

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

- కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : వినాయక విగ్రహాల ఊరేగింపులో కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆవాంఛనీయ ఘటనల తలెత్త డానికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా ఎస్పీ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు శనివారం వినాయక విగ్రహాల కమిటీల సభ్యులతో పీస్ స మావేశం నిర్వహించారు. పీస్ కమిటీ సమావేశంలో లో వినాయక విగ్ర హాల ఊరేగింపులలో ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు వ్యవ హరించవలసిన తీరును గురించి, ఏవైనా ఘటనలు చోటు చేసు కుంటే పోలీస్ శాఖ తీసుకొనే చర్యల గురించి పోలీసు అధికారులు వివరించారు. పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం కార్య క్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేశామన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉన్న విగ్రహాల యొక్క జాబితాను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఆ జాబితాలో ఉన్న విగ్రహా కమిటీ సభ్యులతో సంబంధిత పోలీస్ అధికారులు పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఏవైనా విగ్రహాల వద్ద ఘర్షణలు చోటు చేసుకునే అవకాశం ఉంటే కమిటీ సభ్యులు ముందుగానే స్థానిక పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించా లన్నారు. ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయరాదన్నారు. మద్యం సేవించిన వ్యక్తులను, చిన్నపిల్లలను, మహిళలను నిమజ్జనం ప్రదేశానికి తీసుకొని రావద్దన్నారు. కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

అన్నదాతలు అధైర్య పడవద్దు...

సాగునీటిని విడుదల చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. వరదల కారణంగా కొమ్మమూరు కాలవపై బాపట్ల సబ్ డివిజన్ పరిధిలో 17 చోట్ల పడిన గండ్లను యుద్ధ ప్రాతిపదికన పూడ్చివేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి భూములకు సైతం సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలవలు మరమత్తులకు నోచుకోకపోవడం వల్ల వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయన్నారు. గతంలో వరదల కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టపోయారని ఏ ఒక్క రైతుకు ఇబ్బంది పడకూడదని లక్ష్యంతో యుద్ధ ప్రాతిపదికన కాలవ మరమత్తులు చేపడుతున్నట్లు వివరించారు. చివర భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో కాలువకు1500 క్యూసెక్కుల నీరు విడుదల విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతులకు సకాలంలో సాగునీరు, ఎరువులు, అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఆనందంగా ఉండటమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.

నిమజ్జనానికి తరలిన వినాయకుళ్ళు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వినాయకచవితి సందర్భంగా గ్రామాల్లో ని వీదుల్లో ఏర్పాటుచేసిన వినాయకుళ్ళు వారంరోజుల పాటు పూజలు నిర్వహించి శనివారం పెద్దగంజాం సముద్రతీరానికి నిమజ్జనానికి తరలివెళ్ళాయి. మండలంలోని ఉప్పుగుండూరులో దక్షిణం బజారులో తెలుగు యువత ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని బాణాసంచా డబ్బులమోతతో అత్యంత వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు అదేవిదంగా తెలగ బజారులో తెలగసంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని ఆసంఘం ఆద్వర్యంలో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు అనంతరం చిన్నగంజాం మండలం పెద్దగంజాం సముద్ర తీరంలో కేరింతలతో నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు.

ఏచూరికి ఘన నివాళి

విశాలాంధ్ర-దొనకొండ: అఖిల భారత సీపీఐ యం కార్యదర్శి ఏచూరి సీతారామ్ మృతి పార్టీకి తీరని లోటని సీపీఐయం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య తెలిపారు. ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అంజయ్య మాట్లాడుతూ ప్రముఖంగా ప్రజా సమస్యలు ఇతర అంశాలపై ప్రముఖంగా తన గళాన్ని విప్పుతూ పుస్తక రచయితగా, సంపాదకులుగా మరియు పార్టీలో విశేష సేవలందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కుందుర్తి అనిల్, మేళం సుధాకర్ తదితరులున్నారు.

మంచికల్లులో వివాదం

విశాలాంధ్ర-రెంటచింతల : మంచికల్లులో టీడీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వివాదాలు చోటుకుంటున్నాయి. శనివారం మేకపోతుల మౌనిక తన ఇంటిని శుభ్రం చేసుకునేందుకు మాచర్ల నుంచి వచ్చింది. ఈ వ్యవహారం నచ్చని ప్రత్యర్థి పార్టీకి చెందిన ఆరుగురు దూషణకు పాల్పడినట్లు ఇంటికి తాళం వేసి స్థానిక పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు పరిశీలిస్తున్నట్లు స్థానిక ఎస్సై నాగార్జున తెలిపారు.

తెలంగాణ ఆర్టీసీ బస్సులో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-దాచేపల్లి : పొందుగల సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. శు క్రవారం రాత్రి చోటుచేసుకున్న ఈ ఘటన గురించి దాచేపల్లి సీఐ గుత్తి వెంకట్రావు శనివారం విలేకర్లకు వెల్లడించారు. హైదరాబా ద్ నుంచి నెల్లూరుకు తెలంగాణకు చెందిన ఆర్టీసీ బస్సు వస్తోంది. ముందస్తు సమాచారం మేరకు దాచేపల్లి పోలీసు అధికారులు అక్కడికి వెళ్లారు. బస్సు రాగానే ఆపి తనిఖీ చేశారు. అందులో ప్రయాణం చేస్తున్న కోమలపాటి షారుణ్ కుమార్ వద్ద ఉన్న బ్యాగును అనుమానంతో తీసి చూడగా గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకుని 1.7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బీఎస్సీ అగ్రికల్చర్ మూడో సంవత్సరం చదువుతున్న 24యేళ్ల వయసు కలిగిన ఈ నిందితుడు గంజాయికి అలవాటు పడ్డాడు. దాంతో హైదరాబాద్‌లోని పఠాన్ చెరువు ప్రాంతానికి చెందిన కొంతమందితో అతనికి స్నేహం ఏర్పడింది. వారి నుంచి తరచూ ఈ గంజాయిని తెచ్చుకునేవాడు. ఈ

నేపథ్యంలోనే అక్కడి నుంచి గంజా యిని తాజాగా తెచ్చుకుంటూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు సీఐ వెంకట్రావు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై శివ నాగరాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీలో నూతన శకం ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ: అధికారం లోకి వచ్చిన మూడు నెలల్లోనే ఆర్టీసీకి 400 కొత్తబస్సులు కొన్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందని టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. కొత్తబస్సు లతో పాటు బస్టాండ్ల ఆధునీకరణపై కూడా దృష్టి పెట్టి ప్రజారవాణకు కొత్తరూపు కల్పిస్తు న్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి ధన్య వాదాలు తెలియజేస్తున్నామన్నారు. వినుకొండ ఆర్టీసీ డిపోను అన్ని హంగులతో ఆధునికంగా తీర్చిదిద్దబోతున్నామన్నారు. డిపో పరిధిలో రెండు కొత్త బస్సులను శనివారం ఆయన ప్రా రంభించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీలో నూతన శకం ప్రారంభ మైందని అందుకు తగినట్లే ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని

ఆర్టీసీ అధికారులను కోరారు. సీతారాంపురం తండాకు బస్సు సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు పఠాన్ అయుబ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు, పెమ్మసాని నాగేశ్వరరావు, సౌదాగర్ జానీ భాష, చికెన్ బాబు, గోల్డ్ కరీముల్లా, బొడేపూడి రామారావు, పలు ఆర్టీసీ అధికారులు సుగుణ, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి. సాంబశివరావు , వివిధ యూనియన్ ల నాయకులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీత రామకృష్ణకు సన్మానం

విశాలాంధ్ర-మాచర్ల : కిడ్స్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జేవీ ఎన్ రామకృష్ణ శాస్త్రి విజయవాడ వైవీ రావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆడిటోరియం ఆవరణలో శనివారం ఏపీ ఎంఈడీ ప్రాస్పరిటీ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవంలో డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ దేవానంద రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా దేవానంద రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు మారుతున్న విద్యా ప్రణాళికలకు అనుగుణంగా వారి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో విద్యాభ్యాసం చేసేలా వారికి స్కిల్స్ పెంచుకునేలా విజయ బోధన చేయాలన్నారు. అవార్డు గ్రహీత రామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు. పెద్దలు దేవానంద రెడ్డి సూచనల ప్రకారం బోధించి ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా దత్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల : కేసీపీ సంస్థల చైర్‌పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెలగపూడి ఇందిరా దత్తు జన్మదిన వేడుకలు స్థానిక కేసీపీ ప్లాంట్ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించా రు. ముందుగా ఫ్యాక్టరీ ఆవరణలోని విఘ్నే శ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కేసీపీ సంస్థల ఫౌండర్ చైర్మన్ వెలగపూడి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ వెలగపూడి లక్ష్మణ దత్తు విగ్రహాలకు నివాళులర్పించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్లాంట్ జీఎం వెంకట రమణ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో కూడిన సిమెంట్‌ను ప్రజలకు అందించడం కేసీపీ సంస్థలకే సాధ్యమవుతుందన్నారు. పట్టణం, పరిసర గ్రామాలకు కేసీపీ సంస్థ ద్వారా మంచినీటిని అందించడంతోపాటు ఏటా హెల్త్ క్యాంపులు నిర్వహించటం జరుగుతుంద న్నారు. అంతేకాకుండా సంస్థ ద్వారా ప్రభుత్వ వైద్యశాలతోపాటు పలు పాఠశాలలకు కుర్చీలు, బెంచీలు వంటి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిడ్స్ పాఠశాలలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. విందు భోజనాలతో పాటు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో పలువురు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

108 వాహనాల డ్రైవర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లాలోని 108 వాహ నాల్లో డ్రైవర్(పైలెట్లు) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా మేనేజర్ సుబ్బా రావు ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, 35 ఏళ్ళ వయసు లోపు అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలని కోరారు. నరసరావుపేటలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 108 కార్యాలయంలో ఈ నెల 15 లోపు దరఖాస్తులు అందజేయాలని పేర్కొ న్నారు. పూర్తి వివరాలకు 80962 42990 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

ఆలయానికి 10 కిలోల వెండి అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : స్థానిక సంఘోద్ధారక అవార్డు గ్రహీత దివంగత దేవరశెట్టి బాలాంజనేయులు కుమా రుడు రోజా నాగేశ్వరరావు కుటుంబీకులు శనివారం శ్రీవీర్ల అంకమ్మ తల్లి ఆలయానికి రూ.10 లక్షల ఖరీదు చేసే 10 కిలోల వెండిని బహుకరించారు. అమ్మవారికి మకర తోరణం చేయించేందుకు భక్తులు ఈ వెండిని ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులకు అందజేశారు. రానున్న విజయ దశమి పండగ నాటికి ఆభరణాన్ని చేయించి దేవీ నవరాత్రుల్లో అమ్మవారికి అలంకరించను న్నారు. తొలుత ఆలయంలో అమ్మవారికి దేవరశెట్టి కుటుంబీకులు ప్రత్యేక పూజలు చేశారు.

గణేష్ విగ్రహం వద్ద అన్నదానం

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని స్థానిక డౌన్ మార్కెట్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో నెలకొల్పిన వినాయకస్వామి విగ్ర హం వద్ద శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

టీడీపీ నాయకుడు ఉమ్మడి అప్పారావు ఆధ్వర్యంలో 1000 మంది భక్తులకు అన్నదానం చేప ట్టారు. సోమవారం నిమజ్జనం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యుడు ఉమ్మడి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు, మైలపల్లి అప్పలరాజు, హుస్సేన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన తాళాల భజన

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి నాజరుపేట గురవయ్య కాలనీలో వినాయక నవరాత్రుల సందర్భంగా శనివారం జరిగిన భజన పాటలు ప్రేక్షకులను అలరించాయి. చందు చంద్రమౌళి సేవా కళాసంఘం ఆధ్వర్యంలో జరిగింది. భజన మాష్టారు రెడ్డి ఉమామహేశ్వరరావు సారధ్యంలో ఎ.రమేష్, విజయ్, బైరాగి, మధుదేవి, అనిత, వాణి, శారద, నాగజ్యోతి, సూర్య మృదుమధురంగా గానం చేశారు. గణేష్ ఫ్రెండ్ సర్కిల్ పర్యవేక్షణల గాయక బృందాన్ని సత్కరించారు.

విభజించి పాలించు సూత్రమే ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ తీర్పు

- ◈ వర్గీకరణతో అస్పృశ్య కులాలకు ముప్పు
- ◈ దళితుల భవిష్యత్తు మోడీకి తాకట్టు
- ◈ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులో భారీ సదస్సు
- ◈ జై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్, మాల మహాసభ మల్లెల వెంకట్రావు

విశాలాంధ్ర - ఒంగోలు: దళిత జాతిని విచ్ఛిన్నం చేసి విభజించు పాలించు సూత్రమే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పు అని జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ అన్నారు. ఒంగోలులో మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం హలో మాల చలో ఒంగోల్ నినాదంతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సభను నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ శ్రవణ్ కుమార్ తో పాటు మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకటరావు, ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ విక్టర్ ప్రసాద్, మాల మహానాడు మహిళ జాతీయ అధ్యక్షురాలు మంచ నాగమల్లేశ్వరి, దళిత నాయకులు నీలం నాగేంద్రరావు, చప్పిడి వెంగళరావు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ భవన్ నుండి హెచ్ సి ఎం వరకు నగరంలో భారీ ర్యాలీని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్షీరాం, దామోదర సంజీవయ్య విగ్రహాలకు దండలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ భవన్లో సభ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి మాల ఉద్యోగుల సంఘం ఫోరం సభ్యులు గోపీనాథ్ అధ్యక్షత వహించారు. సభా కార్యక్రమంలో భాగంగా తొలుత డాక్టర్ బి.ఆర్, పివి రావు చిత్రపటాలకు దండలు వేసి నివాళులర్పించారు. తదుపరి దళిత ఉద్యమాలలో అమరులైన వీరులకు అంజలి ఘటించారు. అనంతరం జడ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు పై ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోకుండా నిలువరించాలని ఆ దిశగా ఉద్యమం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. యావత్తు రిజర్వేషన్ సిస్టమ్ ను మోడీకి తాకట్టు పెట్టిన వ్యక్తి మంద కృష్ణమాదిగ అని శ్రవణ్ కుమార్ ఆరోపించారు. ఐక్యంగా ఉన్న 25 శాతం మంది మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ లబ్ధి పొందేందుకు, రాజ్యాధికారం ఆయా వర్గాలకి అధికారాన్ని దూరం చేసే కుట్ర ను సుప్రీం కోర్టు తీర్పు ద్వారా అమలు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మరో ముఖ్య అతిథి మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ , బీజేపీ న్యాయ వ్యవస్థ కుట్రలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందన్నారు. ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ వర్గీకరణ తో మేలు అని మాదిగ సోదరులు సంబరం పడి పోతే కాదని, క్రీమిలేయర్ వల్ల ఇంకా మరో ప్రమాదం పొంచి ఉందన్నారు. మాల మహిళ సంఘం జాతీయ అధ్యక్షురాలు మంచ రాజేశ్వరి మా ట్లాడుతూ ఒంగోలు సభ మొత్తం రాష్ట్రానికి ఆదర్శంగా జరిగింది అని, ఈ స్ఫూర్తి తో అందరూ రాజ్యాంగ పరిరక్షణ కోసం, క్రిమిలేయర్ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఉద్యోగ సంఘాల నాయకులు తుల్లిబిల్లి అశోక్, బి.గోపీ నాథ్, థామస్, అడ్వకేట్ బాబూరావు, మల్లికార్జున, పిల్లి మాల్యాద్రి, మేడిది రవి, జలయ్య ,వివేకానంద,నల్లపు చంద్ర, గంట వెంకట్, మేధావులు మహిళలు పాల్గొని వర్గీకరణ వ్యతిరేకిస్తూ తమ నిరసన తెలియజేశారు.

పీవీ చౌదరి పార్థివ దేహానికి నివాళి

విశాలాంధ్ర-కనిగిరి : పరిటాల వెంకట రమణ చౌదరి (58) శనివారం మృతి చెందడంతో ఆయన పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న కనిగిరి సీపీఐ నాయకులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎనుబరి రవీంద్రబాబు, అందె నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్డి యాసిన్, డిహెచ్పిఎస్ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, కాశీం వలి, ఆచారి తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ వరద బాధితులకు విజయవాడలో శుక్రవారం బియ్యం పంపిణీ చేసి వచ్చారని రాత్రి ఆయన స్వగృహం అయిన పొందూరు నందు ఉండి ఉదయం అనగా శనివారం జిల్లా సిపిఐ కార్యాలయానికి బస్సులో బయలుదేరగా అక్కడే బస్సులోనే మృతి చెందినట్లు ఆర్టీసీ యాజమాన్యం గుర్తించి సమాచారం అందించడంతో పార్టీ వర్గాలు ఆయనకి ఘనంగా నివాళులర్పించారు.

వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని పుల్లలచెరువు ఎస్ఐ బి. బాబురావు అన్నారు. మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఆటోడ్రైవర్ తప్పని సరిగా ప్రభుత్వం ద్వారా నిర్దేశించి పత్రాలు ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించడం, తాగి వాహనాలు నడపడం వంటివి చేసి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని అన్నారు.

దాతలు సాయం అభినందనీయం

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పామూరు : నియోజకవర్గ కేంద్రమైన కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి దాతల సాయం అభినందనీయమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. శనివారం పామూరు మండల ఉగ్రన్న అభిమానుల ఆధ్వర్యంలో లక్ష రూపాయల విరాళంను కనిగిరి అమరావతి గ్రౌండ్ లో ఉగ్ర నరసింహ రెడ్డికి అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో కొన్ని భవనాలు మరమ్మతులకు గురయ్యాయన్నారు. రోగుల అవసరాలు తీర్చే విధంగా ఆసుపత్రిని అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మా కొండారెడ్డి, యారవ శ్రీనివాసులు, షేక్ గౌస్ భాషా, సయ్యద్ అమీర్ జాన్, వీరారెడ్డి మహేంద్రరెడ్డి, ఆవుల వెంకట నరసింహారావు, మెడ బలిమి వెంకట్రావు, కోటపాటి శేషు, వంకదారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఎస్ నారాయణరెడ్డికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతీయ అవార్డు

విశాలాంధ్ర-గిద్దలూరు : కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని జెక్కూరులో ఉన్న అంబేద్కర్ సముదాయ భవనం నందు సోమలరాజు ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రకాల మహనుభావుల పేరుమీద అవార్డ్స్ స్వచ్ఛంద సేవకులకు అందించడం జరిగినది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా ఎస్.డి రాజు కుటుంబం చేతుల మీదుగా సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జాతీయ పురస్కారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు కు అందజేశారు. ప్రపంచంలో పేరుగాంచిన ఇంజనీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య గిద్దలూరు తాలూకా కాబట్టి నాకు ఈ అవార్డు అందజేశారని తెలిపారు. సోమల రాజు ఫౌండేషన్ ఎస్.డి రాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని బియస్ నారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వచ్ఛంద సంస్థ యజమానులు పాల్గొన్నారు.

డాక్టర్ పసుపులేటికి ఉత్తమ ఎడ్యుకేటర్ అవార్డు

విశాలాంధ్ర -ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ ఎంఎడ్ ప్రొస్పెర్టీ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) చే కందుకూరు కు చెందిన డాక్టర్ పసుపులేటి పాపారావు “రాష్ట్ర ఉత్తమ ఎడ్యుకేటర్” అవార్డ్ అందుకున్నారు. విజయవాడలోని వైవి. రావు సిద్దార్థ బిఎడ్ కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పరీక్షల సంచాలకులు డి. దేవానందరెడ్డి, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యా విభాగం డీన్ ప్రొఫెసర్ టి. స్వరూపరాణి చేతుల మీదుగా డాక్టర్ పసుపులేటి పాపారావు అవార్డును అందుకున్నారు. గత రెండు దశాబ్దాలుగా విద్యా విభాగంలో, సైకాలజీ రంగంలో డాక్టర్ పసుపులేటి చేసిన కృషికి గుర్తింపుగా అవార్డు ను పసుపులేటికి అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఎడ్యుకేటర్ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. తనకు విద్యా, మనోవైజ్ఞానిక రంగాలు రెండు కళ్ళ వంటివని, ఆ రంగాల అభివృద్ధి కి రాబోయే కాలంలో మరింత కృషి చేస్తానని తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ పసుపులేటి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ పసుపులేటి పాపారావును అభినందించారు.

కదిరి బాబురావుని కలిసిన బోయపాలెం యూత్

విశాలాంధ్ర-సిఎస్పురం: వినాయక చవితి వేడుకలలో భాగంగా కనిగిరి పట్టణంలోని బోయపాలెం వాల్మీకి యూత్ శనివారం కనిగిరి లో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావుని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులు,బోయపాలెం యూత్ కదిరి బాబురావుకి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి శేషవస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రక్షిత ఫార్మా కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు,కదిరి రమణయ్య,మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్ ,ముత్యాల ప్రతాప్,నున్నా నారాయణ,సాయి,తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ విద్యాసంస్థల అధినేత తిమ్మయ్య

వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డికి ఆదర్శ విద్యాసంస్థల అధినేత బుడతా తిమ్మయ్య విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.1 లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బుడతా తిమ్మయ్యకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి, దుత్తా బాలీశ్వరయ్య, బిల్లా రమేష్, ఎం. చంద్రశేఖర్, తురిమెళ్ళ మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యాలవాడ శేఖర్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌కు రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి బీజేపీ నాయకులు ఆకుల నాగేష్ అన్న క్యాంటీన్‌కు విరాళంగా రూ. 1లక్ష చెక్కును శనివారం అందజేశారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా త్వరలో ప్రారంభించనున్న అన్న క్యాంటీన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. 1లక్ష చెక్కు ద్వారా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బీజేపీ నాయకుడు నగేష్‌ను అభినందించారు. ఆదర్శ విద్యా సంస్థల అధినేత బుడత తిమ్మయ్య,జడ్పీటీసీ బుడతా మధుసూదన్,బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి,గుమ్మా రాముడు, రాచర్ల మండల టీడీపీ అధ్యక్షులు కటికే యోగానంద్,తురిమెళ్ళ మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ, బైలడుగు బాలయ్య, బాలఈశ్వరయ్యలు పాల్గొన్నారు.

పీవీఆర్ చౌదరి అస్తమయం

(మొదటిపేజీ తరువాయి)

తాను నాయకుడిని అని ఎక్కడా బేసిజాలకు పోయిన దాఖలాలు లేవు. చౌదరి కార్మిక సంఘంలో పని చేస్తూనే సీపీఐ జిల్లా సమితిలో సభ్యుడిగా కొనసాగారు. ఆ తర్వాత కాలంలో చౌదరి సీపీఐ ఒంగోలు నగర కార్యద ర్శిగా కూడా పనిచేశారు. ఈ సమయంలోనే తన మాతృ సంఘమైన ఏఐటీయూసీ వదులు కో కుండా జిల్లా ఉపాధ్యక్షుడుగా కొనసాగారు. చౌదరి విస్తృతంగా పార్టీ కోసం పని చేస్తూ కొంతమేర తన ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించాలని చెప్పుకోవాలి. ఆ కారణం గాని 2018లో చౌదరికి బైపాస్ సర్జరీ చేశారు. ఆ తర్వాత కరోనా సమ యంలో కరో నాకు ఎటాక్ అయ్యారు. అయినప్పటికీ చౌదరి అలుపెరుగని సైనికుడిలా సీపీఐ పోరాటాలలో ముందుండేవారు. అయితే చౌదరి పార్టీతో పాటు, తన కుటుంబానికి తగిన సమయాన్ని కేటా యించేవారు. ఉద్యమాలన్ చేసి రాత్రి ఎంత లేట్ అయినా ఒంగోలు నుండి తన స్వగ్రామం పొందూ రు చేరుకునేవారు. తిరిగి ఉదయాన్నే ఒంగోలుకు వచ్చి ఉద్యమాలలో పాలుపంచుకునేవారు. చౌదరికి భార్యతో పాటుగా ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తెకు వివాహం చేయగా, రెండవ కుమార్తెకు ఈనెల 11వ తేదీన నిశ్చితార్థం జరిగింది . చౌదరి ఆర్టీసీ బస్సులో మృతి గుర్తించిన అనంతరం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆయన మృతి దేహాన్ని సందర్శనార్థం మల్లయ్య లింగం భవన్ సీపీఐ కార్యాలయం వద్ద ఉంచారు ఆయనకు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అఖిల భారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి గుజ్జుల ఈశ్వరయ్య , సీపీఐ రాష్ట్ర నాయకులు ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, (అన్న)ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు రావ ులపల్లి రవీంద్రనాథ్, జి ఓబులేష్ ,రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటసుబ్బయ్య ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ ,ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, డిహెచ్పి పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బా రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ,సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్ ,సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టి పార్టీ వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి స్వామి, మరియు లలిత కుమారి సీపీఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి బీమవరపు సుబ్బారావు ,అభ్యుదయ రచయితల సంఘం నాయకురాలు టి అరుణ, జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండు రంగారావు, ఆచార్య రంగాకిసాన్ సభ కార్యదర్శి చుంచు శేషయ్య , సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె. వీరారెడ్డి ,ప్రముఖ న్యాయవాది కరవాది రాఘవరావు ,ముఠా సంఘం నాయకులు సుమన్ నాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటీయూ జిల్లా నాయ కులు చీకటి శ్రీనివాసరావు, కాలం సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, అధ్యక్షులు షేక్ మాబు ,సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకురాలు లలిత కుమారి, రాష్ట్ర నాయకులు పద్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి విజయ, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్, సీపీఐ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు ,ఎస్ డి మౌలాలి ,డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మోహన్, తదితరులు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం చౌదరి స్వగ్రామమైన టంగుటూరు మండలం పొందూరులో సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-పిసీపల్లి: అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ ఉంచిన112 బస్తాల రేషన్ బియ్యాన్ని శనివారం ఒంగోలు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డిటి కృష్ణమోహన్ అధికారులు పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. పీసీపల్లి మండల కేంద్రంలోని పెదఅలవలపాడు పంచాయతీలోని కొత్తూరు గ్రామంలో ఇంటి దగ్గర అక్రమంగా ట్రాక్టర్ ట్రాలీలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యం ఉన్నాయని అధికా రులకు పక్కా సమాచారం అందడంతో ఘటన స్థలానికి వచ్చి అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు. స్వాధీనం చేసుకున్న ఈ రేషన్ బియ్యాన్ని స్థానిక వీఆర్వో సమక్షంలో రేషన్ షాపుకు తరలించినట్లు తెలిపారు. అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచిన వారిపై 6 ఏ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

పోషకాహార లోపంతో అనారోగ్య సమస్యలు

విశాలాంధ్ర-దొనకొండ: గర్భిణీలు, బాలింతలకు పోషకా హార లోపిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ సుభాషిణి తెలి పారు. స్థానిక బేతేలుపురం, బాదా పురం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరం సామూహిక శీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఝాన్సీరాణి, మేరి, నాగేంద్రమ్మ లు పాల్గొన్నారు.

ఘనంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- చీమకుర్తి: రాష్ట్ర మాజీమంత్రి, శిద్దా రాఘవరావు సతీమణి శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి బాబు ఆద్వర్యంలో శ్రీమతి లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలలో శిద్దా రాఘవరావు అభిమానులు, శ్రేయోభిలాషులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు,ఆర్యవైశ్య మహి ళా విభాగ్,ఆర్యవైశ్య యువజన సంఘం,వాసవి సేవాదళ్ నాయ కులు, గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. ఏ గిరి బాబు ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు. అనంతరం భారీ గజ మాల తో సత్కరించారు. ఆలయ సిబ్బంది గజమాలతో సత్క రించారు. సేవా కార్యక్రమాల నిర్వ హించిన అభిమానులు. శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదినం సందర్భంగా శిద్దా అభిమానులు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో భారీగా సామా జిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ బాలికల హాస్టల్ చెందిన 200 మంది విద్యార్థినులకు కాస్మటిక్స్ కిట్స్,పాతిమీద పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి వంట గ్యాస్ ఏడాది అయ్యే వ్యయానికి సరి పడ నగదును పాఠశాల సిబ్బందికి శిద్దా రాఘవరావు దంపతులు అందచేశారు. లక్ష్మీ పద్మావతి జన్మ దిన రోజు సందర్భంగా అభిమానులు నిర్వహించిన సామాజిక సేవా కార్య క్రమాలు పట్ల శిద్దా రాఘవరావు దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ మానవ సేవే మాధవ సేవ అని, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తమకు సంతృప్తి కలిగించింది అని శిద్దా రాఘవరావు, లక్ష్మి పద్మావతి దంపతులు తెలిపా రు. శిద్దా లక్ష్మీ పద్మావతి పుట్టినరోజు పునస్కరించుకుని ఆలయ అర్చకు లు,శ్రీశైలం దేవస్థానం వేద పండి తులు,శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు సుబ్రమణ్యం శర్మ,హరి కుమారా చార్యులు,హరికృష్ణ శర్మ,కృష్ణ శర్మ,శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వదాలు అందచేసారు. ఈ వేడుకలలో శిద్దా రాఘవరావు గారి కుటుంబ సభ్యులు,కాట్రగడ్డ రమణ య్య,దర్శి, చిమకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖులు,శ్రేయోభిలాషులు ఆర్యవైశ్య జిల్లా నాయకులు, చీమకుర్తి, దర్శి,ఒంగోలు కు చెందిన ఆర్యవైశ్య మహిళా విభాగం, ఆర్యవైశ్య యువజన నాయకులు, వాసవి సేవాదళ్ నాయకులు, చీమ కుర్తికి చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని శిద్దా లక్ష్మీ పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు.

కామ్రేడ్ పీవీఆర్ చౌదరి మృతి బాధాకరం

– దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల : ప్రకాశం జిల్లా ఒంగోలు నగర అధ్యక్షులు కామ్రేడ్ పీవీఆర్ చౌదరి మృతి బాధాకరం అని బాపట్ల జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని ఏఐటీయూసీ, పలు ప్రజా సంఘాల నాయకులు చౌదరి మృతిపై విచారం వ్యక్తం చేశారు. కార్మికులు, కర్షకులు, కూలీల హక్కుల కోసం తనదైన శైలిలో ఉద్యమించారన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరితో స్నేహభావం కలి అందరిని కలుపుకుంటూ నడుచుకునే గొప్ప గుణం గల నాయకుడు అని కొనియాడారు. పీవీఆర్ చౌదరి మృతి సీపీఐ పార్టీకి ప్రజా సంఘాలకు తీరని లోటని తెలిపారు. చౌదరి లేని లోటు తీరనిది ఆయన ఆత్మ కు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేస్తున్నామన్నారు. చౌదరి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వారిలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జేవీ శ్రీధర్, సీపీఐ నాయకులు మామిడిబత్తుల అశోక్ తదితరులున్నారు.

వరద నీటిలోనే రొయ్యల చెరువులు

– పట్టించుకోని మత్స్యశాఖ అధికారులు
– కోట్లలో నష్టపోయామని ఆవేదన చెందుతున్న ఆక్వా రైతులు

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు కృష్ణా నదికి వచ్చిన వరద ప్రభావం కారణంగా నది పరివాహ ప్రాంతానికి అనుకుని రొయ్యల చెరువులు వేసిన రైతులు తమ చెరువులు వరద నీరతో నిండిపోయి కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేపల్లె రూరల్ మండలం రాజుకాలువ దగ్గర నుండి పెనుమూడి కాలువ కట్ట మీదుగా విజయవాడ వరకు కృష్ణానది పరివాహక ప్రాంతానికి ఆనుకుని వందలాది మంది రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. ప్రతి ఏడాది వరదలు, వర్షాలు వచ్చిన సమయంలో ఈ నది ప్రాంతానికి పక్కనే ఆనుకుని ఉన్న రొయ్యలు చెరువులు పూర్తిగా నీట మునిగి అందులో వేసిన పంట నష్టం వాటిల్లి కోట్లాది రూపాయలు నష్టం జరుగుతున్నదని ఆక్వా సాగు చేస్తున్న రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చాలామంది రైతులు, లేదా మత్స్యకారులు వరి పంట పొలాల పక్కనే కృష్ణానది దిగువన వారధికి రెండు వైపులా రొయ్యల చెరువులుగా మార్చారు. వర్షపు నీరు వరద నీరు వచ్చిన సమయంలో రొయ్యల చెరువులు పూర్తిగా ముంపుకు గురై చెరువులు రూపురేఖలే కనపడకుండా మారిపోతున్నాయి. వర్షపు నీరు వరద నీరు చెరువుల్లో చేరి తటాకముల రొయ్యలు చెరువులు కనిపిస్తున్నాయి. వర్షము వరద నీరు తగ్గినప్పటికీ ఇంకా రొయ్యల చెరువులలో వర్షము నీరు తగ్గలేదని రొయ్యల సాగు చేస్తున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మత్స్యశాఖ అధికారులు పట్టించుకుని వర్షం నష్టపోయిన ఆక్వా రైతులకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హాబీ ల్యాబ్‌తో విద్యార్థుల మేధస్సుకు పదును

విశాలాంధ్ర-చీరాల : విద్యార్థులలో సాంకేతికత,పరిజ్ఞానం పై పూర్తి స్థాయిలో అవగాహనా కల్పించడంతో పాటుగా సృజనాత్మకత, ఊహశక్తిని పెంపొందించేందుకు అనువుగా కళాశాలలో హాబీ ల్యాబ్ ఏర్పాటు చేశామని చీరాల విఆర్ఎస్ వైఆర్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ పి రవికుమార్ అన్నారు. చీరాల విఆర్ఎస్ వైఆర్ఎన్ ఇంజినీ రింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యలమంచిలి విద్యా సంస్థల సిఈఓ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వినూత్న ఆలోచనలతో ప్రతి విద్యార్థిని ఒక ఆవిష్కరణ కర్తగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే కళాశాలలో "ఎక్స్ లెన్స్" సెంటర్ ఏర్పాటు చేశామన్నారు.ఎక్స్ లెన్స్ సెంటర్ ద్వారా విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చామ న్నారు. విద్యార్థులు స్వయంగా టెక్నాలజీ సహాయంతో నూతన ఆవిష్కరణలు రూపొందించే వాతావరణాన్ని కలిపించినట్లేయింద న్నారు. ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలోని విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాని పెంపొందించుకొనే క్రమంలో కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్స్ లెన్స్ సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం ఇంజనీర్స్ డే ని పురస్కరించుకొని కళాశాలలోని విద్యార్థులకు పోస్టర్ ప్రెజెంటేషన్ క్విజ్, పేపర్ ప్రజెంటేషన్,ప్రాజెక్ట్ ఎక్స్పో వంటి పోటీలను నిర్వహించి పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు యలమంచిలి విద్యా సంస్థల సిఈఓ రామకృష్ణ చేతుల మీదగా పోత్స హక బహుమతులను అందజేశారు. విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి యువకుడి మృతి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : కష్టపడి చదివించారు అతను కూడా తల్లిదండ్రుల ఆశలకు తగ్గట్టు డిగ్రీ పూర్తి చేశాడు తండ్రికి చేదోడు వాదోడుగా కుటుంబ పోషణకు సాయి శక్తుల కష్టపడుతున్నాడు ఒకసారిగా విధి ఆ కుటుంబం పై పగబట్టింది విద్యుత్ ఘాతం రూపంలో ఆ కుటుంబంలో ఆరని చిచ్చు పెట్టింది. శనివారం ఉదయాన్నే ఇంట్లోని చెత్తను బయట పారేయాలని ఉద్దేశంతో పక్కనే ఉన్న స్మశాన వాటికలో ఉన్న డంపింగ్ యార్డ్ కు వెళ్లిన ఎన్నూరు సాయి వెంకట మణికంఠ (23) అక్కడ ఉన్న విద్యుత్ వైర్లతో షాకు గురై మరణించాడు. స్మశాన అభివృద్ధి పేరుతో గ్రామస్తులు కొంతమంది రెండు సంవత్సరాల క్రితం రాజకీయ నాయకులు అన్నదండలతో మీటర్ లేకుండా విద్యుత్ కనెక్షన్ ను పొంది స్మశాన అభివృద్ధి పనులకు వాడుకుంటున్నారు. అయితే వాడు తీసుకున్న కరెంటు సంబంధించి వైర్లు చాలా తక్కువ ఎత్తులో ఉండటంతో ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తులు చాలామంది పలుమార్లు పంచాయతీ అధికారులకు మౌఖికంగా చెప్పారు. అయినప్పటికీ వాటిని కట్టడంలో గాని తొలగించడంలో గాని ఏమాత్రం చొరవ చూపలేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు. బిడ్డని కోల్పోయిన తర్వాత గాని అధికారులంతా సంఘటనా స్థలానికి చేరుకొని తప్పు పంచాయతీ అధికారులదంటే కాదు విద్యుత్ అధికారులదని ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఉన్నారు. తప్పు ఎవరిదైనా కఠినంగా శిక్షించాల్సిందేనని స్థానికులు అధికారులపై మండిపడ్డారు. చేతికి అంది వచ్చిన బిడ్డ కళ్ళముందే మృతి చెందడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. జరిగిన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ఏరియా వైద్యశాలకు తరలించారు.

వరద బాధితుల సహాయార్థం సీపీఐ విరాళాల సేకరణ

విశాలాంధ్ర-అద్దంకి : వరద బాధితులకు సాయం చేసేందుకు భారత కమ్యూనిస్టుపార్టీ (సీపీఐ) నాయకులు శనివారం అద్దంకి పట్టణంలో ప్రజల నుంచి విరాళాల సేకరణ చేపట్టారు. ప్రజల నుంచి సేకరించిన విరాళాలను వరద బాధితులకు అందజేయనున్నట్లు సీపీఐ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. విరాళాల సేకరణలో సీపీఐ సీనియర్ నాయకులు కెఎల్‌డి, ప్రసాద్, ఎస్‌కె నాగూర్‌వలి, ఎస్‌కె, ఖాదర్ బాషా, వి. ప్రసాద్, సూర్యప్రకాష్, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలం లోని తను బొద్దివారి పాలెం గ్రామంలో పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా విద్యార్థు లకు డాక్టర్ టి శ్రీ హర్ష ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహిం చారు. పౌష్టికాహారం తీసుకునే చిన్నా రులకు తల్లులకు ఎక్కువగా రక్తహీనతకు గురవుతున్నారని, వారు ఆకు కూరలు, మొలకలు ఖర్జూరాలు, పండ్లు, గుడ్లు పాలు తీసుకోవడం ద్వారా వ్యాధినిరోధక శక్తిని పెంపొందించవచ్చున్నారు. సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీలు ఏ అనురాధ, వి అశ్విని తల్లులు తదితరులు పాల్గొన్నారు.

రూ.25000 పలికిన గణేష్ లడ్డు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని గణేష్ విగ్రహ నిమ జ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గుంటుపల్లి, అంబడిపూడి, ఎస్ ఎల్ గుడిపాడు, ముక్తేశ్వరం తదితర గ్రామాలలో గత 8 రోజుల నుండి విశేషపూజలు అందుకున్న గణనాథులు సర్వాంగ సుందరంగా అలంకరిం చుకొని నిమజ్జానికి తరలివెళ్లారు. గుంటుపల్లి గ్రామంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద లడ్డు 25 వేల రూ.కు అదే గ్రామానికి చెందిన మాదాల సాంబయ్య, రాజేంద్ర లడ్డు పాట పాడుకున్నారు. గణేష్ విగ్రహాల నిమజ్జన సందర్భంగా డీజే, డప్పు వాయిద్యాలతో యువకులు ఉత్సాహంగా పాల్గొని చిందులు వేస్తూ గ్రామాలలో నగరోత్సవం నిర్వహించారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయ వాది వజ్రాల అంజిరెడ్డి మనవరాలు సాయిసహస్ర పుట్టిన రోజును పురస్కరించుకొని శనివారం సింగరకొండలోని శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు,చైతన్య బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు,సభ్యులు సందిరెడ్డి శ్రీనివాసరావు,మలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ చింపివేత్త పై కేసు నమోదు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలోని తాతావారిపాలెంలో వినాయక చవితి సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలో ఉండగా గ్రామంలో అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీని పిట్టు హరికృష్ణ రెడ్డి వారి అనుచరులు చింపివేశారని అల్లుకున్న వారిపై దుర్భాషలాడుతూ వైభ్రాంతులకు గురి చేశారని గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

వరద బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సాయం

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల జరిగిన కృష్ణ వరదల కారణంగా నష్టపోయిన గ్రామాల్లో ఈరోజు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో కొల్లూరు మండలం జువ్వలపాలెం, భట్టిప్రోలు మండలం చింతమోటు గ్రామాల్లో నీటిలో మునిగిపోయిన కుటుంబాలకి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వంట పాత్రలు పంపిణీ చేశామని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య చెప్పారు. శనివారం రేపల్లె రెడ్ క్రాస్ నిర్వహణలో రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి పంపించిన వంటపాత్ర సెట్లు టార్పాలిన్ షీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు డి వంశి, కార్తీక్, జె చంద్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవటానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని రాబోయే కాలంలో ప్రజలకి డిజాస్టర్ మేనేజ్మెంట్, ఫస్ట్ ఎయిడ్ ట్రీట్మెంట్ మీద ప్రజలకు అవగాహన కార్యక్రమాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని డాక్టర్ వసంతం తెలియజేశారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 61 కేసులు సత్వరమే పరిష్కారం

- రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 61 కేసులు పరిష్కారమయ్యాయని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రేపల్లె న్యాయస్థానం నందు మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అదాలత్లో 61కేసులు పరిష్కరించబడి నట్లు ఆయన తెలిపారు. వీటిలో సివిల్3కేసులు,54 క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు4, మొత్తం 61 కేసులు పరిష్కరించి 18 లక్షల రూపాయలు కక్షిదారు లకు క్లైములు కింద పరిష్కరించడం జరిగిందని న్యాయమూర్తి తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించడమే కాకుండా అప్పటికప్పుడే సత్వర న్యాయం, కక్షిదారులకు అందించడం జరిగిందని న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు,మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు ఇన్చార్జి అదనపు జూనియర్ సివిల్ జడ్జి తెనాలి న్యాయమూర్తి పి వివేకవర్ధన్, న్యాయవాదులు డివిస్ హరికుమార్, కృష్ణారాం, కోర్టు సిబ్బంది, న్యాయవాదులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, బ్యాంకు అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- ఎస్సై రవీంద్ర

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్సై రవీంద్ర సూచించారు. కర్లపాలెం మండలంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించి కమిటీ సభ్యులకు ఎస్సై పలు సూచనలు చేశారు. అదేవిధంగా కర్లపాలెం పంచాయితీ గొడపాలెంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నం వడ్డించారు.

ధర్మవరంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ

- వైసీపీ వర్గీయుల రాళ్ళదాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ వర్గీయులు
- టీడీపీ వర్గీయులు ఏర్పాటు చేసిన వినాయక ఊరేగింపు నేపథ్యంలో ఘటన
- గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసిన పోలీసులు

మంటల్లో తగులబడిన వైసీపీ నేత ప్రభాకరెడ్డికి చెందిన పెట్రోల్ బంకు, టిప్పర్లు

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి మండలం ధర్మవరం గ్రామంలో శుక్రవారం రాత్రి తెదేపా నాయకులు ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం కార్యక్రమం నేపధ్యంలో టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. వైసీపీ వర్గీయుల రాళ్ళ దాడిలో తెదేపాకు చెందిన 8మందికి తీవ్ర గాయాలయ్యాయి.తీవ్రగాయాలైన తెదేపాకు చెందిన క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ఒంగోలు, గుంటూరు వైద్యశాలలకు తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈనేపధ్యంలో శనివారం గ్రామ వైసీపీ నేత అవిశన ప్రభాకరరెడ్డికి చెందిన ధర్మవరం గ్రామంలోని పెట్రోల్ బంకును టీడీపీ వర్గీయులు తగుల బెట్టారు. రెండు టిప్పర్లను పాక్షికంగా ధ్వంసం చేశారు. ప్రస్తుతం ధర్మవరం గ్రామం నివురుగప్పిన నిప్పులా ఉంది. చీరాల డిఎస్పీ జగదీష్‌నాయక్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఇరువర్గీయుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కృష్ణయ్య తెలిపారు.

పల్లెలను వైసీపీ నేతలు ఫ్యాక్షన్ కేంద్రాలుగా మార్చారు

మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : ప్రశాంత పల్లెలను వైకాపా నేతలు ఫ్యాక్షన్ కేంద్రాలుగా మార్చారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ధ్వజ మెత్తారు. అద్దంకి మండలం ధర్మవరం గ్రామంలో శుక్ర వారం రాత్రి తెదేపా సానుభూతి పరులు వినాయక నిమజ్జన విగ్రహం ఊరేగింపుగా వెళుతున్న సమయంలో పథకం ప్రకారం మాటువేసి విద్యుత్తు నిలుపుదల చేసి ముందుగానే సిద్ధం చేసుకున్న రాళ్ళు, కర్రలతో వైకాపా నేతలు మూకుమ్మడిగా విచక్షణా రహితంగా దాడి చేయడం పిరికి పంద చర్యగా అభివర్ణించారు. జగన్ రెడ్డి ఓడిపోయినా రక్త చరిత్ర రాస్తూనే ఉన్నాడని, హత్యా రాజకీ యాలు ఇకనైనా ఆపకపోతే పరిణా మాలు తీవ్రంగా ఉంటాయని, బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుందని. నిందితులను వదిలే ప్రసక్తే లేదని తెలిపారు. వైకాపా ఫ్యాక్షన్ దాడులకు పులిస్టాప్ పెడతాం. శాంతి భద్రతలను పరిరక్షిస్తామ న్నారు. వైకాపా మూకల దాడిలో తలకు,కంటికి తీవ్రంగా గాయపడిన తెదేపా నేతలు యోగేశ్వర రావు, సుబ్బారావు, దేవదాసు, శ్రీను, లక్ష్మీనారా యణ, అనూరాధతో పాటు మరో ఐదుగురికి గాయలు కాగా చరవాణిలో మంత్రి పరామర్శించారు.

రామచిలుకల ప్రేమికుడు సలీంఖాన్

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని 21 వార్డుకు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి పఠాన్ సలీం ఖాన్ ఇంట ప్రతిరోజు ఉదయం సుప్రభాతంగా వందల కొలది రామచిలుకలు, కొన్ని పావురాళ్లు ఉదయం 6 నుండి 6:30 గంటల సమయంలో గుంపులు గుంపులుగా సలీంఖాన్ డాబాపై ఎక్కడెక్కడ నుండో రెక్కలు కొట్టుకుని వచ్చి వాలిపోతూ ఉంటాయి. సలీంఖాన్ ఉదయం నిద్ర లేవటంతోనే రామచిలుకల కోసం ఎదురుచూస్తూ ఉంటాడు రామ చిలుకలు రాగానే ఇంటిలో నుండి బియ్యపు గింజలు తెచ్చి వేస్తూ ఉంటాడు. దాదాపు పది సంవత్సరాలకు పైగా ఈ విధంగా రామచిలుకలు గుంపులు, గుంపులుగా వచ్చి వారి డాబాపై అరుస్తూ, కేరింతలు కొడుతూ ప్రకృతి అందాలతో సలీం ఖాన్

డాబా చూడముచ్చటగా ఉంటుంది. ఆ రామచిలుకలు గింజలు తిని అక్కడ ఏర్పాటు చేసిన నీళ్లు త్రాగి వెలుతూ ఉండటంతో సలీం ఖాన్ ఇంట రామచిలుకల సందడి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది. మామూలుగా అయితే రామచిలుకలు ఎక్కడో చెట్టు చిటారు కొమ్మలపై విహరిస్తూ జీవనం సాగిస్తుంటాయి. అలాంటి రామచిలుకలను కొంతమంది బోనులో పెట్టుకుని జ్యోతిష్యం చెప్పుతూ జీవనం సాగిస్తున్న సందర్భాలు సమాజంలో చూస్తూనే ఉన్నాం. అయితే సలీంఖాన్ ఇంట ఉదయం వేళలో ఈ రామచిలుకలు కరెంటు స్తంభాలపై తీగలపై ఎక్కి గుంపులు గుంపులుగా క్రిందకు వాలి డాబాపై వేసిన బియ్యపు గింజలు తిని వెళుతూ ఉన్నాయని సలీం ఖాన్ తెలిపారు. రామచిలుకలు, పావురాలు, సందడితో ఆయన ఇంటి వద్ద ఉదయం సమయంలో ప్రభాత వేళల్లో రామచిలుకలు విహరిస్తూ సందడి చేయడం చాలా సంతోషంగా ఉందని ఉదయం సమయంలో రామచిలుకలతో కాలక్షేపం చేస్తూ ఉండటంతో సమయం కూడా తెలియటం లేదని సలీం ఖాన్ తెలిపారు. రామచిలుకల గుంపులను చూడటానికి పట్టణ ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు ఉదయం పూట రామచిలుకలు వచ్చే సమయానికి వచ్చి చూసి సంతోషం వ్యక్తం చేస్తు ఆ రామచిలుకల వద్ద ఫోటోలు దిగుతూ వారు ఆనందాన్ని వెల్లడిస్తున్నారు. రామచిలుక అంటే అందానికి మారుపేరు, చిలక ముక్కు, చిలక అందాలను కవులు తమ కవిత్వంలో అనేక కథలను రచించిన సందర్భాలు ఉన్నాయి. రామచిలుకల ప్రేమికుడు సలీంఖాన్ అంటూ ప్రజలు బిరుదిస్తున్నారు.

శ్రీనివాసరావుకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : సోమల రాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో బెంగళూరులోని అంబేద్కర్ సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో పిట్లవానిపాలెం శాఖ గ్రంధాలయ అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ మోర్ల శ్రీనివాసరావుకు తాను చేసిన సేవలకు గుర్తింపుగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును ప్రధానం చేశారు.ఈ మేరకు రిపబ్లిక్ పార్టీ జాతీయ కార్యదర్శి, కేంద్ర న్యాయశాఖ మంత్రి సెక్రెటరీ పేరం శివనాగేశ్వరరావు గౌడ్, కర్ణాటక హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ ప్రసాద్ సతీమణి నందిని దంపతులు చేతుల మీదుగా మోర్ల శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న మోర్ల శ్రీనివాసరావుకు మండలంలోని పలువురు అభినందనలు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు

విశాలాంధ్ర - యద్దనపూడి : గణపతి నవరాత్రి మహోత్స వాలు మండలంలోని పూనూరు గ్రామంలో ఘనంగా నిర్వహిస్తు న్నారు. గత ఎనిమిది రోజుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి, పూనూరు గ్రామ శివాలయంలో ఏర్పాటు చేసిన గణపతి బొమ్మ వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ టీడీపీ నాయకులు ఆయనను శాలువాతో సత్కరించారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. పందిళ్లను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వెయ్యి మందికి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈరపనేని వాసు, వంకాయలపాటి సుబ్బారావు, దరువురి వీరయ్య చౌదరి, బట్టు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలపై అవగాహన కల్పించేందుకే పోలీస్ పల్లెనిద్ర

– సమ్మెటవారిపాలెంలో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ పల్లెనిద్ర

విశాలాంధ్ర – బాపట్ల : ప్రజలకు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కల్గించేందుకే పల్లెనిద్ర నిర్వహిస్తున్నట్లు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ తెలిపారు. జిల్లాలో ఆయా మండలాల్లో పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి గ్రామంలోని ప్రజలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగు తున్న నేరాలు గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. కర్లపాలెం మండలంలోని సమ్మెటవారిపాలెంలో అడిషనల్ ఎస్పీ పల్లెనిద్ర నిర్వహించారు. గ్రామస్తులతో సమావేశమై స్థానికంగా ఉన్న సమస్యల గురించి, అసాంఘిక కార్యకలాపాల గురించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏ విధంగా మోసం చేస్తూ నేరాలకు పాల్పడుతున్నారు వారి బారిన పడకుండా ఏ విధంగా అప్రమత్తత వ్యవహరించాలి అనే విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. వినాయక విగ్రహాల నిమర్జనం కార్య క్రమంలో భాగంగా నిర్వహించే ఊరేగింపులలో, నిమర్జనం చేసే సమయంలో తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు పాటించాలన్నారు. అడిషనల్ ఎస్పీతో పాటు బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ, కర్లపాలెం ఎస్సై రవీంద్ర పాల్గొన్నారు.

సాగునీరు విడుదల

విశాలాంధ్ర – చీరాల రూరల్ : వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న ప్రస్తుత తరుణంలో రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నారు. దుక్కులు దున్నుకుని పంట పనులు ప్రారంభం చేయడానికి నీరు అవసరం ఎంతో ఉంది. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం స్థానిక కూటమి నాయకులు చీరాల మండలం లోని తోటవారిపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ పంపింగ్ స్కీంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా కౌతరపు జనార్ధన్ రావు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడానికి అవసరమైన నీటిని చీరాల శాసన సభ్యులు ఎం ఎం కొండయ్య ఆదేశాల మేరకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పనులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా అవసరమైన నీటి పారుదలకు మోటార్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఇరిగేషన్ అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు గంజి పురుషోత్తం, తేలప్రోలు నాగేశ్వరరావు, పిట్టు వెంకటరావు, గుమ్మ వెంకటేష్, లావేటి శ్రీనివాస్ తేజ, శ్రీనివాసరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత లైంగిక అలవాట్లపై అవగాహన

ప్రయాణీకులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

విశాలాంధ్ర-అద్దంకి : ప్రతి ఒక్కరు సురక్షిత లైంగిక అలవాట్లపై అవగాహన కలిగి ఉండాలని అద్దంకి సామాజిక ఆరోగ్య కేంద్రం ఐసిటిసి కౌన్సిలర్ జి,రమేష్ అన్నారు.బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి,ఐ ప్రాజెక్టర్ బివి,సాగర్ ఆధ్వర్యంలో శనివారం స్దానిక ఆర్టీసి బస్టాండ్‌లోని ప్రయాణీకులకు మీకు తెలుసా ఐఇసి అవగాహనా కార్యక్రమంలో భాగంగా సురక్షితంలో లైంగిక అలవాట్లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఐసిటిసి కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు లక్షలకు పైగా హెచ్ఐవి బాధితులు ఉన్నారని విచ్చలవిడి శృంగారం వలన వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారని ఇది చాలా బాధాకరమన్నారు. దీన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అద్దంకి ఔట్రిచ్ వర్కర్లు కరుణ,శ్రావణి,పి. ఈలు మల్లేశ్వరి,శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

10 మంది దంపతులచే లక్ష్మీగణపతి హోమం

విశాలాంధ్ర – కర్లపాలెం : కర్లపాలెం శ్రీ వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరుగుతున్న వినాయక చవితి వేడుకలు 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పురోహితులు పవన్ శర్మ ఆధ్వర్యంలో 10 మంది దంపతులచే లక్ష్మీ గణపతి హోమం, మహా సుదర్శన హెూమం, మహాలక్ష్మి హోమం, అదిత్యాది నవగ్రహ హెూమం, రుద్ర హోమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ హెూమాలు చేయడం వల్ల అరిష్టాలు, దుర్భిక్షంను తొలగించి పాడిపంటలకు లోటు లేకుండా ఆ పరమేశ్వరుడు కాపాడుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తునుగుంట్ల లలిత బాబు, జి వి గుప్తా, బొమ్మిశెట్టి కిశోర్, నందీపాటి శివ నాగమల్లేశ్వరరావు, బొలిశెట్టి రాంబాబు, కోడూరి చంద్ర, ముద్దుల రామకృష్ణ, మెడతాటి కోటేశ్వరరావు, కొమ్మూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం మెజిస్ట్రేట్ భాస్కరరావు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- లోక్ అదాలత్‌తో రాజీపడ్డ కేసులను రాజీచేసుకోవడంతో కక్షిధారులు వారి విలువైన సొమ్ము, సమయం ఆదా చేసుకోవచ్చని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్, మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ ఎం భాస్కర్‌రావు అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో శనివారం మెగా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. మెజిస్ట్రేట్ భాస్కరరావు మాట్లాడుతూ కక్షిదారులు కక్షలు, కార్పణ్యాలు పోకుండా కోర్టులో రాజీ పడ్డ కేసులను రాజీ చేసుకోవడం ద్వారా వారి విలువైన సొమ్ము, సమయం ఆదా చేసుకునే మార్గం ఉందన్నారు. అలాగే రోజులు తరబడి కోర్టులు చుట్టూ తిరగకుండా అవసరమైన కేసులను రాజీ చేసుకుని ప్రశాంత వాతావరణంలో కక్షిదారులు ఉండవచ్చు అన్నారు. దీనిలో భాగంగా క్రిమినల్ కు సంబంధించి 20 కేసులు, ఎక్సైజ్ మరియు క్రిమినల్ తదితర వాటికి సంబంధించి 77 కేసులు రాజీ అయినట్లు కోర్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాం బాబు), న్యాయవాదులు పళ్లెం వీర వెంకటేశ్వరరావు, తమ్మన సురేష్, పులి పవన్ కుమార్, కొప్పర్తి నాగ ఆంజనేయులు,సుధా బత్తుల సురేష్, మోజాస్, పామర్తి రవి, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చీరాల : చీరాల గాంధీ క్లాత్ మార్కెట్లో గణపతి ఉత్స వాలు చీరాల శాసన సభ్యులు మాల కొండయ్య ప్రత్యేక పూజలు చేశారు.చీరాల ఎంజీసీ మార్కెట్లో వస్త్ర వ్యాపారులు ఏర్పాటు చేసిన 30 అడుగుల శేషశయన మహా గణపతిని శుక్ర వారం సాయంత్రం చీరాల శాసనసభ్యులు మద్దులూరి కొండయ్య దర్శించు కున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల అభివృద్ధికి ఎటువంటి విఘ్నాలు లేకుండా గణనాధుడు చూడాలని చీరాల నియోజకవర్గాన్ని అందరం కలిసి కట్టుగా అభివృద్ధి చేద్దామన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చంద్రబాబు ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. గత 33సంవత్సరాలుగా ఎంజీసీ మార్కెట్లో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వహించడం జరుగుతుందని, ఈ ఏడాది 34 వ వార్షికోత్సవం సందర్భంగా శేషశయన వినాయకుని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని మహాత్మా గాంధీ డెవలప్ మెంట్ సొసైటీ సభ్యులు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే రాకతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు 10 వేలు అందజేత

విశాలాంధ్ర – బల్లికురవ : వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన రెడ్డి బాపట్ల పట్టణంలోని పటేల్ నగర్ ఫస్ట్‌లైన్‌లో గణపతి స్వామి వారి దేవస్థానం నందు నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు రూ.పదివేలు నగదును గాదె యువసేన నాయకులు దేగల రవి రెడ్డి ఆలయ ఉత్సవ కమిటీ వారికి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు.

పారిశుధ్య కార్మికుల పనులు నిలిపివేత

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: నెలల తరబడి వేతనాలు చెల్లించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం విస్సన్నపేటలో పారిశుధ్య కార్మికులు పని నిలిపివేసి, నిరసన వ్యక్తం చేశారు. విస్సన్నపేట పంచాయతీలో పారిశుధ్య, విద్యుత్ దీపాల మరమ్మత్తుల పనులు చేసే కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించలేదు. ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్న పాలకవర్గం, అధికారులను శుక్రవారం కార్మికులు గట్టిగా నిలదీయగా, వేతనాలు చెల్లించే అవకాశం లేదని తేల్చి చెప్పినట్లు కార్మికులు తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో శనివారం ఉదయం వారు పనులు నిలిపివేసి, గాంధీబొమ్మ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో వేతనాలు అందేలా చొరవ తీసుకుంటామని, పనులు కొనసాగించాలని చేసిన విజ్ఞప్తి మేరకు వారు విధులు చేపట్టారు. ఈలోగా సామాజిక మాధ్యమాల ద్వారా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు సమాచారం అందటంతో ఆయన స్పందించారు. ఆదివారం ఉదయం కార్మికులతో నేరుగా సమావేశమై, వారి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటామంటూ సోషల్‌మీడియాలో ప్రకటించారు.

ఘనంగా వినాయకచవితి వేడుకలు

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల మండలం కొడాలి ఎస్సీ కాలనీ లోని కమ్యూనిటీహాలు ప్రాంగణంలో జీ. ఎన్నార్. యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. వినాయకుని విగ్రహం వద్ద అర్చకులు భరత్ నేతృత్వంలో చుట్టూరి ఏడుకొండలు, వెంకటేశ్వ రమ్మ దంపతులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు. జీ. ఎన్నా. ఆర్. యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌తో కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొవ్వన్యాయస్థానంలో శనివారం జాతీయ లోక్ నిర్వహించిన లోక్ అదాలత్‌లో 105 కేసులకు పరిష్కారం లభించింది. న్యాయమూర్తి పి రాజన్ ఉదయ్.ప్రకాష్ పర్యవేక్షణలో పలు కేసులు పరిష్కారం చేశారు. కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 30, ఘంటసాల 35, చల్లపల్లి 40 కేసులకు సత్వర న్యాయం లభించి నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గొర్రెపర్తి శ్రీనివాసరావు,పోతుల వెంకట శివ శ్రీనివాస్, చల్లపల్లి సి.ఐ పి. ఈశ్వరరావు, ఎస్సైలు పి ప్రతాపరెడ్డి (ఘంటసాల), పి.వి.ఎస్. ఎస్.సుబ్రహ్మణ్యం(చల్లపల్లి), మూడు స్టేషన్లకోర్టు కానిస్టేబుల్స్, కక్షిదారులు,న్యాయవాదులు, పాల్గొన్నారు

అగ్ని ప్రమాద బాధితులకు దుప్పట్ల పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కాజాలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఆరు కుటుంబాలకు సిపిఐ పార్టీ నేతలు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. బాధిత కుటుం బాలైన పంచాయతీ పారిశుధ్య కార్మికులు తిరువీధి నాంచారమ్మ, తిరువీధి పోలమ్మ, చలరామయ్య, ఈగ శేషయ్య మాజికల సుబ్రహ్మణ్యం, యాదగిరి ఏసమ్మ కుటుంబాలకు అందజేసిన వితరణలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కృష్ణాజిల్లా చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు కోడాలి, నారాయణరావు, సీపీఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు మోదుమూడి సద్గుణరావు, చేనేత కార్మికులు కోడాలి కనకదుర్గారావు, నందం వెంకట నరసింహారావు, కోడాలి ఈశ్వర ప్రసాద్, పంచల మోహన్‌రావు, గౌరీ సత్యప్రసాద్, నందం శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అంతకు ముందుగా ఉయ్యూరు ఉషా డిజైనర్స్ అధినేతలు ఆలపాటి ఉషారాణి, ఆలపాటి ఝాన్సీ రాణి సహకారంతో నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి, చీరలు కండువాలు దుప్పట్లు, లుంగీలు అందజేశారు ఈ కార్యక్రమంలో జోగి నవ్య, తాడంకి నరేష్ పిల్లి అవినాష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు శీలం నారాయణరావు, పలువురు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మరణానికి సంతాపం

విశాలాంధ్ర-తిరువూరు: నింగికి ఎగిరినతార కామ్రేడ్ ఏచూరికి సీపీఎం తిరువూరు నియోజకవర్గ సమితి నాయకుడు సీతారాం ఏచూరి మృతికి శనివారం సంతాపం తెలిపారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు వెంకటేశ్వర్లు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్ మీరా, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, ఏ కొండూరు మండల కార్యదర్శి మేకల డేవిడ్, విసన్నపేట మండల కార్యదర్శి మరస కట్ల త్యాగరాజు, ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కె నాగుల్ మీరా, (కార్పెంటర్) ఏచూరికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

ప్రమాద స్థాయిలో గ్రావెల్ తోలకాలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : వరదలతో కొట్టుకు పోయిన రోడ్ల మరమ్మతులకు టిప్పర్లతో ప్రమాద స్థాయిలో తోలకాలు చేస్తున్నారు. టిప్పర్‌లో నుంచి పెద్ద పెద్ద బండ రాళ్లు రోడ్డుపై పడుతున్నాయని, ఏదైనా ప్రమాదం జరుగుతుందేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాజాగా పెనుగంచిప్రోలు దౌన్ సెంటర్ వద్ద టిప్పర్‌లో నుంచి పెద్ద రాళ్లు రోడ్డు మీద రోడ్డుమీద పడినవి, ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అన్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకోరుకుంటున్నారు.

సామూహిక కుంకుమ పూజ

విశాలాంధ్ర-కూచిపూడి : స్థానిక 5వ వార్డులోని మిల్లుబజార్లోని వినాయకమందిరిలో కుంకుమ పూజ నిర్వహించారు. విద్యార్థులు విఘ్నేశ్వరుడు, సరస్వతి దేవికి పూజలు నిర్వహించారు. పావులూరి వెంకటేశ్వరరావు(పసి) పర్యవేక్షణలో జరుగుతున్న ఈ వేడుకలలో పూజలు అర్చకులు మొవ్వ రాము నిర్వహిస్తున్నారు. కూచిపూడి అగ్రహారంలో రెండో వార్డులో పసుమర్తి వారి బజారులో అన్నా చెల్లెళ్ళైన ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్, భాగవతుల నాగమణి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెను మూడి సతీష్‌కుమార్ శర్మఅర్చకత్వంలో సాంప్రదాయ పద్ధతిలో గత ఎనిమిది రోజులుగావినాయకుని విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్నారు.

దబ్బాకుపల్లిలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-వత్సవాయి: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దబ్బాకుపల్లి గ్రామంలో సైడ్ డ్రైనేజీలలో మట్టి చేరడంతో ఎక్కడికి అక్కడ వర్షపు నీరు రోడ్ల పైన ప్రవహించింది తుఫాను ప్రభావం అనంతరం దబ్బాకుపల్లి గ్రామ సర్పంచ్ గ్రామంలో జెసిబి తో గ్రామంలోని అన్ని మురుగు కాలువల్లో ఉన్న మట్టిని తొలగించారు.

పీవీఆర్ చౌదరి మృతి సీపీఐకి తీరని లోటు

విశాలాంధ్ర-చీరాల : పేద ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ నాయకుడు పరిటాల వెంకటరమణయ్య చౌదరి (పీవీఆర్ చౌదరి)ఆకస్మిక మరణం ఉమ్మడి ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని ఏఐటీయూసీ నియోజక వర్గ కార్యదర్శి బాసి పైదయ్య, చీరాల ఏరియా కార్యదర్శి చిరమల ప్రకాష్‌లు అన్నారు. ఒంగోలు పట్టణ కార్యదర్శి పరిటాల వెంకటరమణయ్య చౌదరి (పివిఆర్ చౌదరి) మృతికి చీరాల సీపీఐ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు మాట్లాడుతూ ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీ పోరాటా లకు పురిటిగడ్డ అయిన పొందూరు చౌదరి సొంత ఊరని, పివిఆర్ చౌదరి ఒంగోలు నగర పార్టీ కార్య దర్శిగా ప్రస్తుతం పని చేస్తున్నా రని అన్నారు. పార్టీ పనిమీద తమ సొంత ఊరు పొందూరువెళ్లి వస్తూ వస్తూ బస్సులోనే ఆకస్మిక గుండె పోటుతో ప్రాణం విడిచాడని తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యాన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని చౌదరి ఆత్మకు శాంతి చేకూరాలని,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానన్నారు.

ఘర్షణ, చోరీ ఘటనలపై దర్యాప్తు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో తాజాగా వెలుగుచూ సిన ఘర్షణ, చోరీ ఘటనలపై పోలీ సులు దర్యాప్తు చేపట్టారు. స్థానిక రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన కొప్పుల శివ అనే వ్యక్తి, ఎ.కొండూరు రోడ్డులో నివసించే పోలీసుశాఖ ఉద్యోగి దుగ్గిరాల వెంకటేశ్వర రావులు రెడ్డిగూడెం రోడ్డులో ఒకరిపై మరొకరు ఘర్షణకు పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇరువురి తలలు పగిలి, తీవ్రంగా గాయప డటంతో వారిని వైద్యసేవలకు తరలించారు. స్థానిక ఎస్సీవాడకు చెందిన పల్లిపాం లక్ష్మణుడు అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరగ్గా ఈ రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి, విచారణ చేపట్టారు.

వరద బాధితులకు ఐటీబీఎఫ్ తెలుగు జవాన్ల విరాళం

విశాలాంధ్ర-విజయ వాడ (క్రైం): ఇండియా, చైనా సరిహద్దుల్లో గస్తీ కాస్తూ దేశ సేవలో ఉన్న జవాన్లు వరద బాధితులు గురించి సాయం చేసేం దుకు ముందువచ్చారు. నగరంలోని కొన్ని ప్రాం తాలు వరదలో నీట మున గడంతో ప్రజలు నష్టపోయారు. ఐటీబీపీఎఫ్(ఇండో-టీబిటెన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్) తెలుగు జవాన్లు చలించిపోయి వరద బాధితులకు సాయపడాలని సమాజం పట్ల సేవా భావాన్ని తెలియజేయాలని తమ వంతు సాయంగా ఖమ్మం జిల్లా కూసుమంచికి చెందిన ఏఎస్ఐ హలవత్ నాగేశ్వరరావు రూ. 30వేలను జిల్లా సీపీ ఎస్వీ. రాజశేఖర్‌బాబుకు చెక్కు రూపంలో జిల్లా పోలీస్ కమిషనర్ సీఎం సహాయనిధికి అందజేశారు. గొప్ప మనస్సుతో సాయం చేయడానికి ముందుకు వచ్చిన తెలుగు జవాన్లను సీపీ అభినందించారు. ఈవిధంగా సమాజానికి తమ వంతు వీలైనంత సాయం అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పశు గ్రాసం అందజేత

విశాలాంధ్ర-చల్లపల్లి : ఇటీవల వరద ప్రభావంతో గ్రాసం లేక అల్లాడుతున్న మూగ జీవాలను ఆదుకునేదుకు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పూనుకుంది. అందులో భాగంగా చల్లపల్లి మండలం వక్కలగడ్డ నుండి రూ. 30 వేలు విలువ చేసే వరి గడ్డి ని ఇబ్రహీంపట్నం మండలం కోటికలపూడి గ్రామానికి శుక్రవారం పంపించారు. ఏపీ రైతు సంఘం పిలుపులో భాగంగా అవనిగడ్డ నియోజకవర్గ నాయకులు తమవంతుగా సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్ర నాథ్ బెనర్జీ, రైతు నాయకులు మల్లుపెద్ది బోసు, కొల్లూరి శ్రీధర్, నక్కా శ్రీనివాసరావు, దాసరి గోపాల కృష్ణ, సాయి రత్న బాబు, లెనిన్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పట్టణంలోని వెంకటేశ్వర సెంటర్ వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. బైకును టిప్పర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరికీ గాయాలు క్షత గోత్రులను చికిత్స నిమిత్తం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజ్ కి తరలించారు ప్రమాదంలో గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషయంగా ఉన్నది .క్షతగాత్రులు ఉంగుటూరు మండలం గారపాడు కి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నిత్యావసరాల వితరణ

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : వరదతో ఇబ్రహీం పట్నంలోని సెవెంత్ డే పాఠశాల ప్రాంగణం నీటిలో మునిగింది. విజయవాడ హైదరాబాదు లలోని సెవెన్త్ డే బ్రాంచ్ లలో పనిచేస్తున్న యాజ మాన్యం, సిబ్బందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ డేవిడ్ మార్కు మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమయంలో ఆదుకోవడం గొప్ప విషయమని, మరింత మంది ముందుకు వచ్చి తమను ఆదుకోవాలని కోరారు.

రేపు రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గన్నవరం : ఈ నెల 16న గన్నవరం రిటైడ్ ఉద్యోగుల భవనంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అపుటపల్లి మోహనరావు తెలిపారు. విజయవాడ వైద్యులు మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, కృష్ణ సాయి దంతవైద్యశాల డాక్టర్స్ పరీక్షలు నిర్వహిస్తారు. రిటర్డ్ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సాంప్రదాయ ఆహారాన్ని తీసుకోవాలి

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు ఆరోగ్యవంతంగా కొనసాగటానికి సమతుల పోషకా హారాలు గలసాంప్రదాయ పదార్థాలతో రూపొందించిన ఆహారాన్ని తీసుకోవాలని ఏఎన్ఎం కే బుజ్జి సూచించారు, మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టులో కూచిపూడి సెక్టార్ పరిధిలోని పెదపూడి సచివాలయ అంగ న్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం పెదపూడదళితవాడ అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రోటీన్లు అధికంగా ఉన్న ఆకు కూరలు, చిరుధాన్యాలు,పాలు, కోడిగుడ్ల తో పాటు రక్తహీనత నివారణకు ఐరన్, క్యాల్షియం ట్యాబ్లెట్లు వాడాలని సూచించారు. కూచిపూడి సెక్టార్ సూపర్వైజర్ ఏ ఎస్ కళ్యాణి పర్యవేక్షణలోజరిగినఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కే జ్యోతిలక్ష్మి, ఎం జ్యోతి, సిహెచ్ నాగమణి, జి పద్మజ, కే వెంకటేశ్వరమ్మ, ఆశా వర్కర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు. పెదసనగల్లులో నిడుమోలు సెక్టార్ సూపర్వైజర్ అబ్దుల్ సలీమున్నీసా ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, కిషోర్ బాలికలకు పలు సూచనలు ఇస్తూ ప్రీ స్కూల్ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు.

భ్రూణ హత్యలను నివారించాలి : రామకృష్ణయ్య

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : దేశంలో బాలికల సంఖ్య తగ్గుతోందని, లింగ నిర్ధారణ పరీక్షలే కారణమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె.వి రామ కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మచిలీపట్నం గ్రేస్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, బాలికల శాతాన్ని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం తీసుకువచ్చిందని, ఈ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాష్ట్రంలో 1000 మంది బాలురు ఉంటే 943 మంది బాలికలు ఉన్నారని, కృష్ణాజిల్లాలో వెయ్యి మంది బాలురకు 925 మంది బాలికలు ఉన్నారని, ఈ నిష్పత్తి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బాలికల సంఖ్య తగ్గిపోతుం దని అల్ట్రా సౌండ్ స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ చేసి ఆడపిల్ల అని తెలిస్తే భ్రూణ హత్యలు చేస్తున్నారని అన్నారు. చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎయిడ్ ముసలయ్య, లీగల్ కౌన్సిల్ మెంబర్ రహమతున్నిసాబేగం, ఓ ఎస్ సి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ అర్పితమ్మ, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ సరస్వతి,ఐ సి పి ఎస్ సిబ్బంది,ఐ సి డి ఎస్ సిబ్బంది, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోను పరిశీలించిన ఎమ్మెల్యే తాతయ్య

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : స్థానిక ఆర్టిసి డిపోను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం ఉదయం సందర్శించారు. డిపో లో దీర్ఘ కాలంగా ఉన్న పలు సమస్యలను అడిగి తెలుసు కున్నారు. డిపోలో పరిసరాలను పరిశీలించి డిపో అధికారులకు పలు సూచనలు చేసారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరించేలా చూస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.